
టెట్ హాల్ టికెట్‌లో తప్పుల సవరణ

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) అభ్యర్థులు హాల్ టికెట్, నామినల్ రోల్‌లో తప్పుల సవరణకు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి పేరు, పుట్టిన తేదీ సవరణ కోసం పదో తరగతి మార్కుల జాబితా, సంబంధిత అధికారి జారీ చేసిన కుల ధ్రువపత్రం, ఏదైనా గుర్తింపు కార్డును పరీక్షా కేంద్రాల వద్ద శాఖాధికారులకు అందజేయాలని సూచించారు.

నేడే సిరిమాను ఉత్సవ చాటింపు



కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఆరాధ్యదేవత పైడితల్లి సిరిమాను పండగ చాటింపు ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు చదురుగుడి వద్ద నిర్వహిస్తున్నట్లు దేవస్థానం సహాయ కమిషనర్ డి.వి.వి.ప్రసాదరావు తెలిపారు. ముందుగా సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు సారథ్యంలో అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు చేస్తారు. తలయారి రామవరపు చినపైడిరాజు సిరిమాను సంబరం ఈనెల 15న జరుగుతుందని, అమ్మవారి గర్భగుడిలో, ఆలయ ప్రధాన మెట్లపై చాటింపు వేస్తారు. తర్వాత పైడిమాంబ పుట్టినిల్లు కోటలో, మూడులాంతర్లు, గంటస్తంభం, కన్యకాపరమేశ్వరి ఆలయం, మార్కెట్ ప్రాంతాల్లోనూ ఉంటుంది. ఆ తర్వాత నుంచి భక్తులు వారి ఘటాల మొక్కులు తీర్చుకోవచ్చని పైడిరాజు ప్రకటిస్తారు. బంధువులకు, స్నేహితులకు పండగకు పిలుపులు మొదలు పెట్టుకోవచ్చు.

ఈనాడు
విజయనగరం
ఆదివారం అక్టోబరు 6, 2024

మీ చూపు.. సజీవం

ఆదివారం ప్రత్యేకం

సర్వేంద్రియానాం నయనం ప్రధానం.. కళ్లు సృష్టిని చూడలేకపోతే.. జీవితం మోడుబారినట్లు భావిస్తాం.. అలాంటి వారి బతుకుల్లో నేత్రదానం వెలుగులు నింపుతోంది. **పుట్టుక.. మరణం మన చేతుల్లో లేవు.. కానీ అవయవ దానంతో ఎంతో మందికి ప్రాణం పోసే అవకాశం ఉంది..** ఇది తెలుసుకుని చాలా మంది కుటుంబీకులు, తమ ఆత్మీయుల మరణానంతరం దుఃఖసాగరంలోనూ కళ్లను దానం చేసేందుకు ముందుకు రావడం గొప్ప విషయం.

–న్యూస్‌టుడే, విజయనగరం వైద్య విభాగం



- 15 రోజుల కిందట మోదవలస సమీపంలో లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఎ.శ్యామ్, ఎన్.మనోజ్ కుమార్ అక్కడికక్కడే చనిపోయారు. కుటుంబ సభ్యులు బాధలోనూ మానవత్వంతో నేత్రదానానికి ముందుకు వచ్చారు.



- ఇటీవల సీతానగరం మండలం అంకలాం గ్రామానికి చెందిన వారణాసి అప్పలనరసమ్మ కన్నుమూశారు. విజయనగరం రెడ్‌క్రాస్ సొసైటీ నేత్ర విభాగం వారు రెండు నేత్రాలు సేకరించి విశాఖలో ఇద్దరికి అమర్చారు.

గత 30 రోజుల్లో అయిదుగురు, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 88 మంది నేత్రదానం చేశారు. పార్వతీపురం మన్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 30 మందికి కంటిచూపు భాగ్యం కలిగింది. ఒకప్పుడు అంగీకార పత్రాలు ఇచ్చినప్పటికీ చనిపోయాక దానం చేసేందుకు కుటుంబ సభ్యులు వివిధ అపోహలతో ముందుకు వచ్చే వారు కాదు. 'నేత్రదానం చేయండి.. మీ వాళ్లను వేరొకరి కంటి చూపులో చూసుకోండని' వైద్య వర్గాలు ఈ మధ్య అవగాహన కల్పిస్తుండటంతో మంచి ఫలితాలు వస్తున్నాయి.




అవగాహన కల్పిస్తున్న దృశ్యం (పాత చిత్రం)

6 గంటల లోపే..

వ్యక్తి చనిపోయిన తర్వాత కళ్లు ఆరు గంటలు జీవంతోనే ఉంటాయి. ఆ లోపు సేకరించి భద్రపర్చి మూడు రోజుల్లో వేరొకరికి శస్త్రచికిత్స ద్వారా కంటిచూపును ఇవ్వొచ్చు. ఉమ్మడి జిల్లాల పరిధిలో సేకరించే కార్నియాలను విశాఖ మోషిన్ ఆసుపత్రికి తరలిస్తారు. అక్కడ పేర్లు నమోదు చేసుకున్న అందులకు ప్రాధాన్యత ప్రకారం అమర్చుతారు.





ఉమ్మడి జిల్లాలో ఐ-బ్యాంకు లేదు. సేకరించిన కార్నియాలను భద్రపర్చి, విశాఖలోని ఐ-బ్యాంకులకు తరలించాలి. ఒకప్పుడు ఇది కష్టమైన ప్రక్రియ. కానీ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఒక అడుగు ముందుకేసి తాము విశాఖ తరలిస్తామని హామీ ఇవ్వడంతో దాతలు ముందుకు రావడం ప్రారంభించారు. ఈ మేరకు మహారాజా ప్రభుత్వ ఆసుపత్రి, పార్వతీపురం అంధత్వ నివారణ సంస్థ కంటి వైద్య విభాగం వైద్యులు, సిబ్బంది కార్నియాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేశారు.

2014లో తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్నియాల సేకరణ బాగా జరిగింది. ఆ తర్వాత 2019లో అధికారంలో వచ్చిన వైకాపా ప్రభుత్వం దీన్ని పూర్తిగా వదిలేసింది.

ఇలా చేయాలి

నేత్రదానం చేయాలనుకున్న వాళ్లు మరణించిన వ్యక్తి వద్ద ఫ్యానులు ఆపేసి, ఎయిర్ కండీషనర్, కూలర్ వంటివి ఉంచాలి. తడిపిన దూదిని ఐస్‌తో పాటు మూసిన కంటిపై ఉంచాలి. తలఎత్తుగా ఉండేలా దిండు పెట్టాలి.

యువత ముందుకు రావాలి

నేత్రదానంపై చైతన్యం పెరగడం చాలా ఆనందంగా ఉంది. ఈ విషయంలో యువత ముందుకు రావాలి. ఒక ఉద్యమంలా దీన్ని నిర్వహించాలి. ఏ వయసు వారైనా నేత్రదానం చేయొచ్చు. కళ్లజోడు పెట్టుకునే వారు, మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం వ్యాధులతో బాధపడే వారు, కంటి శుక్లాల(క్యాటరెక్ట్) శస్త్రచికిత్స చేయించుకున్న వాళ్లు ఇవ్వొచ్చు. **- రత్నకుమారి, కంటి వైద్య నిపుణురాలు, మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, విజయనగరం**

సంప్రదించాల్సిన చరవాణి నంబర్లు: ● రెడ్‌క్రాస్ అధ్యక్షుడు: **94418 73677** ● సాంకేతిక నిపుణుడు: **90143 27168** ● ఎంట్రీ ఆపరేటర్: **77992 94294**

రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తా

భోగాపురం, నెల్లిమర్ల, విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా కర్రోతు బంగార్రాజు శనివారం విజయవాడలో బాధ్యతలు స్వీకరించారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. బంగార్రాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో సీఎం చంద్రబాబునాయుడు రైతుల బాధ్యత అప్పగించారని, వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. నాయకులు ఎస్.రవిశేఖర్, కె.ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.



బంగార్రాజును అభినందిస్తున్న ఎంపీ కలిశెట్టి, పల్లా శ్రీనివాసరావు, రవిశేఖర్, ఆనంద్

డబ్బులిచ్చి మోసపోవద్దు

ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలకు ఎంపిక



విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: కేజీబీవీ ఉద్యోగాలకు ప్రతిభ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేస్తామని, దళారులకు డబ్బులిచ్చి మోసపోవద్దని కలెక్టర్ **బి.ఆర్.అంబేడ్కర్** సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎరచూపి కొంతమంది దళారులు పైరవీలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రలోభాలకు గురిచేస్తున్న వారి వివరాలు తెలియజేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. విద్యాశాఖ కార్యాలయంలో లేదా రాష్ట్ర పథక సంచాలకుడి కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు. జిల్లాలో ఒప్పంద ప్రాతిపదికన బోధనా సిబ్బంది 38, పొరుగు సేవల కింద ఏడాది కాలానికి బోధనేతర సిబ్బంది 10 మంది నియామకానికి ప్రకటన జారీ చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేసుకోవాలని, రాష్ట్ర పథక సంచాలకుడు ఇచ్చిన ప్రతిభ జాబితా ప్రకారమే నియామకాలు జరుగుతాయని పేర్కొన్నారు.

రౌడీ వేషాలు వేస్తే సహించొద్దు: ఎస్పీ



నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ఇతరత్ర కోణాల్లో ఇబ్బందులు సృష్టించే వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, రౌడీ వేషాలు వేస్తే సహించొద్దని ఎస్పీ వకుల్ జిందాల్ సంబంధిత స్టేషన్ల అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో హిస్టరీ షీట్లు ఉన్న వ్యక్తులను ఠాణాలకు పిలిచి సంబంధిత పోలీసు అధికారులు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రస్తుతం ఏ వృత్తుల్లో ఉన్నారు? ఎలా జీవిస్తున్నారు? ఎక్కడ ఉంటున్నారు? వంటివి విచారించి, హిస్టరీ షీట్లలో నమోదు చేయాలని సూచించారు.

రాజాం పురపాలక సంఘానికి కేంద్రం షాక్

- నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులు

న్యూస్‌టుడే–రాజాం

కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సంఘాలకు ఎన్నికలు నిర్వహించని, ఆస్తిపన్ను ప్రగతి లేని పట్టణాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిపేసింది. ఇందులో రాజాం ఉంది. 2005లో రాజాం, కొత్తవలస, పొనుగుటివలస, కొండంపేట, సారధి పంచాయతీలను విలీనం చేస్తూ రాజాం నగర పంచాయతీని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 19 ఏళ్లుగా పాలకవర్గానికి నోచుకోలేదు. అధికారుల ఏలుబడిలోనే కొనసాగుతుండడంతో ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. చిన్నపాటి సమస్యలు సైతం పరిష్కారం కాక.. అధికారుల చుట్టూ తిరగలేక విసిగివేసారి పోతున్నారు. పట్టణం శరవేగంగా విస్తరిస్తుండడం, జనాభా పెరుగుతూ వస్తుండటంతో ఆ స్థాయిలో మౌలిక వసతులు అందుబాటులోకి రావడం లేదు. ఇటీవల వరకూ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చుతున్నా సకాలంలో అభివృద్ధి పనులు చేపట్టలేదు. ఇప్పుడు ఏకంగా నిధుల మంజూరు నిలిపేయడంతో ఎన్నికల నిర్వహణ తప్పనిసరైంది.



రాజాం, సారథి మేజర్ పంచాయతీలతో పాటు కొత్తవలస, కొండంపేట, పొనుగుటివలస పంచాయతీలు విలీనం చేసి రాజాం నగర పంచాయతీని ఏర్పాటు చేశారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొన్ని పంచాయతీల పాలకవర్గాలు అప్పట్లో హైకోర్టును ఆశ్రయించడంతో చాలా ఏళ్లు ఇది కొలిక్కి రాలేదు. తర్వాత నగర పంచాయతీ ఉత్తర్వును కొట్టేస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించడంతో ఆ మేరకు తదుపరి చర్యలు తీసుకున్నారు. ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. మున్సిపాలిటీగా స్థాయిని పెంచుతూ ఆర్డినెన్స్ జారీ చేసింది. వార్డుల సంఖ్యను 24కు పెంచింది. భౌగోళిక గుర్తింపు పూర్తి చేయడం, వార్డుల రిజర్వేషన్‌ను కొలిక్కి తేవడం, ఇతర ప్రక్రియ వేగవంతం చేయడంతో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలతోనే రాజాంకు జరుగుతాయని, పాలకవర్గం అందుబాటులోకి వస్తుందని అంతా ఆశించారు. మున్సిపాలిటీ ఏర్పాటు వల్ల నష్టం వాటిల్లుతుందని కొందరు మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ప్రక్రియ నిలిచిపోయింది.

అభివృద్ధి ఎలా?


కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఆర్థిక సంఘం నిధులే ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. పాలకవర్గం లేదనే కారణంతో ఇప్పుడు ఈ నిధులనూ నిలిపేయడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పొరుగునున్న బొబ్బిలి మున్సిపాలిటీకి తాజాగా రూ.199.16 లక్షలు టైడ్, అన్‌టైడ్ నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. దాదాపుగా ఇదే స్థాయిలో రూ.2 కోట్ల వరకూ రాజాం మున్సిపాలిటీకి సమకూరే వీలుండేది. ఈ నిధులతో పట్టణంలో చాలా వరకూ సీసీ రహదారులు, కాలువలు, ఇతర మౌలిక వసతుల నిర్మాణాలు చేపట్టేవారు.

ఇబ్బందులు నిజమే

ఎన్నికలు నిర్వహించలేదని నిధులు నిలిపేసిన మాట వాస్తవమే. కోర్టులో కేసులు ఉండడంతో వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మున్సిపాలిటీ అభివృద్ధి దృష్ట్యా కేసులు వేసిన వారు వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాం.

- జాగరపు రామ అప్పలనాయుడు, కమిషనర్

దాడితల్లికి 108 రకాల ప్రసాదాలు



దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా బొబ్బిలి పట్టణంలోని దాడితల్లి ఆలయంలో అమ్మవారికి 108 రకాల ప్రసాదాలను నివేదించారు. గాయత్రీదేవిగా కొలువైన తల్లికి అర్చకులు పి.మణికుమార్ శర్మ పూజలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

చెరువంతా సాధన

ఈ చిత్రం చూడండి.. ఎవరో నీటిలో మునిగిపోతుంటే సాయం చేయడానికి మిగతా వారంతా చెరువులో దిగినట్లు కనిపిస్తోంది కదూ.. కానీ అదేం కాదండోయ్.. వీరంతా ఈత సాధన చేస్తున్న పోలీసులు. శనివారం విజయనగరం మండలం గుంకలాం గ్రామ సమీప చెరువులో కనిపించింది దృశ్యం. –ఈనాడు, విజయనగరం



నిలకడగా బాధితుల ఆరోగ్యం

పాచిపెంట, న్యూస్‌టుడే: అతిసారంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ముగ్గురు వ్యక్తుల ఆరోగ్యం నిలకడగా ఉందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. మండలంలోని విశ్వనాథపురాన్ని శనివారం ఆమె జేసీ శోభికతో కలిసి సందర్శించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షించి, అతిసారానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ నెల 2 నుంచి శనివారం వరకు 45 మంది బాధితులను గుర్తించామని వైద్యులు నివేదించారు. మంచినీటి పథకం ద్వారా సరఫరా అవుతున్న నీటిని, బాధితుల నుంచి నమూనాలు సేకరించి పరీక్షలకు పంపినట్లు వివరించారు. ఈ ఘటనలో బంగారమ్మ, సీతన్న మృతి చెందడం బాధాకరమని, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు. అతిసారం పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు వైద్య శిబిరాన్ని కొనసాగించాలని ఎంపీడీవో పాత్రో, డీడీఎంహెచ్‌వో పద్మ, వైద్యులు రఘుకుమార్, వెంకటరమణకు సూచించారు.



గ్రామంలో పర్యటిస్తున్న సంధ్యారాణి, శోభిక

పైడితల్లికి దాతల భక్తిపూర్వక వితరణ

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా నగరానికి చెందిన పలువురు దాతలు తమ శక్తికి తగ్గట్టు విరాళాలు అందజేస్తున్నారు. ముఖ్యంగా భాగంగా అమ్మవారికి శనివారం నగరంలోని వసంత విహార్‌కు చెందిన సత్యనారాయణ, సీతారామమ్మ రూ.2 లక్షల విలువ చేసే అన్నదానం షెడ్డును నిర్మించి ఇచ్చారు. గాడీఖానాకు చెందిన జ్ఞానప్రకాశ్ రూ.లక్ష విలువ చేసే భోజనానికి ఉపయోగించే స్టీల్ టేబుళ్లు, కృష్ణారావు రూ.25 వేల విలువ చేసే 60 కుర్చీలు అందజేశారు. మరో భక్తుడు బి.శ్రీరామమూర్తి చదురుగుడిలో అమ్మవారి అన్నదానానికి రూ.1.01 లక్షలు చెక్కు రూపంలో ఏసీ ప్రసాదరావు, దేవస్థానం సిబ్బంది సమక్షంలో అందజేశారు.



నూతనంగా నిర్మించిన షెడ్డులో అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులు

సెల్‌పాయింట్‌లో రజతోత్సవం, దసరా ఆఫర్లు

విశాఖపట్నం (కార్పొరేషన్), న్యూస్‌టుడే: మొబైల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రిటైలర్ సెల్‌పాయింట్ ఇండియా లిమిటెడ్ రజతోత్సవం, దసరా పండుగ సందర్భంగా అద్భుతమైన ఆఫర్లు ప్రకటించింది. లక్కీడ్రాలో మోటార్‌బైక్‌లు, మొబైల్‌ఫోన్లు బహుమతులుగా గెలుచుకోవచ్చని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్‌ప్రసాద్ పాండే తెలిపారు. డెబిట్‌కార్డు, ఈఎంఐ, క్రెడిట్ కార్డు ఈఎంఐలతో సహా వడ్డీలేని సులభమైన పద్ధతిలో చెల్లించే సదుపాయం కల్పించారు. ఒప్పో ఎఫ్ 27 5జి సిరీస్, రెనో 12ప్రో 5 జి కొనుగోలుపై రూ.10 లక్షల వరకు పొందే అవకాశం, కొన్ని ఎంపిక చేసిన ఉత్పత్తులపై రూ.20వేల వరకు తగ్గింపు, భాగస్వామ్య బ్యాంకుల ద్వారా 10శాతం వరకు తక్షణ క్యాష్‌బ్యాక్ సదుపాయం, అప్‌గ్రేడ్, మార్పిడి చేయడం ద్వారా రూ.20వేల వరకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. శ్యామ్‌సంగ్, ఎంఐ, ఎల్‌జీ, సోని, వర్ల్‌పూల్, హయర్, ఏస్ వంటి ప్రముఖ బ్రాండ్ల ఉత్పత్తులపై 50శాతం వరకు తగ్గింపు, అన్ని బ్రాండ్ల యాక్సెసరీస్‌పై 60శాతం తగ్గింపు పొందవచ్చని తెలిపారు. సెల్‌పాయింట్ అన్ని రిటైల్ అవుట్‌లెట్స్‌లో, ఆన్‌లైన్ వేదికపై ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

చెక్‌డ్యామ్ నిర్మాణానికి ప్రతిపాదనలు

ఈనాడు కథనానికి స్పందన

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలోని బోడిమెట్ట సమీపంలో ఎర్రిగెడ్డపై శిథిలమై, కోతకు గురైన చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ.40 లక్షల నిధులతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు నీటిపారుదలశాఖ ఏఈ జ్యోతిబాబు తెలిపారు. గత నెల 20న 'చెక్‌డ్యామ్‌కు చెదలు' శీర్షికన ఈనాడులో వెలువడిన కథనానికి ఆ శాఖ అధికారులు స్పందించి చెక్‌డ్యామ్ అభివృద్ధికి అవసరమైన ఖర్చు అంచనాలు తయారుచేశారు. దీని పరిధిలోని ఆయకట్టు రైతులంతా కలిసి ఇసుక బస్తాలతో కోతకు గురైన ప్రాంతాన్ని పూడ్చారు.

చెత్త పన్నుకు స్వస్తి

న్యూస్‌టుడే– రాజాం

పట్టణాల్లో వైకాపా విధించిన చెత్త పన్నును ప్రభుత్వం రద్దు చేసింది. ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని చంద్రబాబు అమలు చేశారు. పట్టణ వాసుల నుంచి సేకరించిన చెత్తకు పన్ను వసూలు చేసేలా మునుపెన్నడూ లేని రీతిలో జగన్ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) పేరుతో దీన్ని తీసుకొచ్చారు. గృహాలు, వాణిజ్య భవనాలు, కల్యాణ మండపాలు, ఇతర ప్రైవేటు సంస్థల కార్యాలయాలు.. ఇలా విభాగాల వారీగా భారం మోపారు. ప్రజావ్యతిరేకతతో ఎన్నికల ముందు చాలా మున్సిపాల్టీల్లో వసూలు నిలిపేసినా.. ఉత్తర్వులు రద్దు కాకపోవడంతో మెడపై కత్తి వేలాడుతూ వచ్చింది. ప్రభుత్వ నిర్ణయం ఊరట నిస్తోంది.

రోజుకు ఉత్పత్తి.. (టన్నుల్లో)

జిల్లా	పట్టణాలు	అసెస్మెంట్లు	చెత్త
విజయనగరం	04	99,183	175
మన్యం	03	32,412	55



చెత్తను సేకరిస్తున్న సిబ్బంది

అమలైతే ప్రతి నెలా భారమే

చెత్త పన్ను అమల్లో ఉంటే ప్రజలు ప్రతి నెలా భారం మోయాల్సి ఉంటుంది. విజయనగరం, పార్వతీపురంలో రూ.లక్షల్లో పన్ను రాబట్టారు. రాజాం వంటి పట్టణంలో పన్ను వసూలు చేసిన సమయంలో విపరీతమైన ప్రజా వ్యతిరేకతతో తాత్కాలికంగా నిలిపేశారు.

పట్టణవాసులకు ఊరట

ఇకపై లేదు

చెత్త సేకరణపై పన్ను వసూలు గతంలోనే నిలిపేశారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం. పట్టణాల్లో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించడమే లక్ష్యం. ఈ మేరకు చర్యలు తీసుకున్నాం. పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలని చెప్పాం.

–వి.రవీంద్ర, మున్సిపల్ ఆర్డీ, విశాఖపట్నం

- ❖ విజయనగరంలో పేదల ఇళ్ల నుంచి రూ.60, మధ్యతరగతి నుంచి రూ.90, వాణిజ్య సముదాయాలు, క్లినిక్‌లు, కల్యాణ మండపాలు, లాడ్జిలు తదితరాలకు రూ.150 నుంచి రూ.15 వేల వరకూ నిర్ణయించారు.
- ❖ పార్వతీపురంలో గృహాల నుంచి రూ.50, వాణిజ్య సముదాయాల నుంచి రూ.110- 220 వరకూ భారం మోపేవారు.
- ❖ రాజాం పట్టణంలోని బాబానగర్, సత్యనారాయణపురం, తెలగావీధి తదితర ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా వసూలు చేశారు. మున్సిపాల్టీకి ఎన్నికలు జరుగుతాయని తాత్కాలికంగా నిలిపేశారు.
- ❖ బొబ్బిలిలో ప్రజా సంఘాలు వ్యతిరేకించడంతో వెనక్కి తగ్గారు.
- ❖ పాలకొండ నాలుగో వార్డులో రెండు నెలల పాటు చెత్తపన్ను రాబట్టారు.
- ❖ సాలూరు మున్సిపాల్టీలో కార్యాచరణ రూపొందించినా అమలు చేయలేదు.
- ❖ నెల్లిమర్లలో 13, 14 వార్డుల్లో ఆర్నెళ్లు రూ.83 వేలు రాబట్టారు. తరువాత వసూలు నిలిపేశారు.

కేంద్ర పథకాలతో గ్రామాల్లో ప్రగతి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలతో అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలని కేంద్ర పర్యావరణ పరిశోధక అధికారులు శశియప్పన్, సలీంకుమార్ సూచించారు. మండలంలోని ఎల్ఎన్‌పురం పంచాయతీ పరిధిలో పర్యటించారు. ఇంజినీరింగు అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. గృహ నిర్మాణం, ఉపాధి హామీ, పంచాయతీరాజ్, ర.భ.శాఖ పనుల తీరు, ప్రగతి గురించి తెలుసుకున్నారు. డీఎల్‌డీవో రమేష్ రామన్, డీఈఈ రత్నకుమార్, ఏఈలు చిరంజీవులు, చంద్రమౌళి, ఏపీడీలు, ఏపీవోలు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

నేటి నుంచి ఏపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ స్థాపించి 80 వసంతాలు పూర్తయిన సందర్భంగా విజయనగరంలో 6, 7, 8 తేదీల్లో మూడు రోజులపాటు రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నారు. ఫూల్‌బాగ్‌లోని జగన్నాథ కల్యాణ మండపంలో సభల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఇందులో విద్యాప్రగతి, ఉపాధ్యాయుల సంక్షేమం, సమాజ శ్రేయస్సు, మహిళా సాధికారత, నూతన విద్యావిధానంపై చర్చించి తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించనున్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, విద్యావేత్తలు హాజరుకానున్నారని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.బలరామ్‌నాయుడు, ఎన్.వి.పైడిరాజు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

గొల్లప్రోలు, తొండంగి, పాలకొండ, పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలంలోని చెందుర్తి కూడలి జాతీయ రహదారి-216పై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తొండంగి మండలం పాత పెరుమాళ్లపురానికి చెందిన కుక్కా శివశ్రీను(20), పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండకు చెందిన గింబలి పద్మావతి(18) మృత్యువాత పడ్డారు. ఎస్సై రామకృష్ణ వివరాల ప్రకారం.. చెందుర్తి కూడలి దగ్గర మలుపు తిరుగుతున్న వ్యాను కాకినాడ నుంచి కత్తిపూడి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. వ్యాను కిందికి ద్విచక్ర వాహనం దూసుకుపోవడంతో పద్మావతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. తీవ్రంగా గాయపడిన శివశ్రీనును పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శివశ్రీను తండ్రి మణబ్బాయి ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

చదువు కోసం వచ్చి మృత్యువాత..: చిన్నప్పట్నుంచి బాగా చదువుతోందని వ్యయప్రయాసలకోర్చి ఉన్నత చదువు కోసం పంపిస్తే దసరా సెలవుల్లో కోట దుర్గమ్మతల్లి ఉత్సవాలకోసం వస్తూ తమ బిడ్డ ఇలా మృత్యువాతపడిందని పద్మావతి తల్లిదండ్రులు, బంధువులు విలపిస్తున్నారు. పద్మావతికి కాకినాడ గ్రామీణ మండల శివారు కోరంగి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో మెరిట్‌లో సీటు సాధించి బీఫార్మసీ రెండో సంవత్సరం చదువుతోంది. దసరా సెలవులు ఇవ్వడంతో ఆదివారం జరిగే కోటదుర్గమ్మతల్లి ఉత్సవాలకోసం బయలుదేరి వస్తుండగా రోడ్డు ప్రమాదం ఆమెను కబళించిందన్నారు. తండ్రి శ్రీనివాసరావు, సోదరుడు సంజయ్ డ్రైవర్లుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తల్లి సత్యవతి గృహిణి. కోరంగి నుంచి కత్తిపూడి వచ్చి అక్కడి నుంచి బస్సు ఎక్కి వస్తానని తండ్రితో పద్మావతి చెప్పిందని బంధువులు తెలిపారు. శనివారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఫోన్ చేయగా ప్రమాదం గురించి పోలీసులు చెప్పారన్నారు.

స్నేహితుడి బండిపై వెళ్లి..: ద్విచక్ర వాహనం అంటే సరదా పడేవాడని, స్నేహితుడి బండి తీసుకువెళ్లి శవమయ్యాడని శివశ్రీను కుటుంబసభ్యులు రోదిస్తూ చెప్పారు. తండ్రి మణబ్బాయి వ్యవసాయ కూలీ కాగా తల్లి సత్యవతి చిరు దుకాణం నిర్వహిస్తుంటారు. మణబ్బాయికి కుమారుడితోపాటు మరో ఇద్దరు కుమార్తెలున్నారు. శివశ్రీను డిగ్రీ ప్రైవేటుగా చదువుతూ.. రెండేళ్లుగా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు.



గింబలి పద్మావతి (పాత చిత్రం)



కుక్కా శివశ్రీను (పాత చిత్రం)

ఉసురు తీసిన ఏమరుపాటు

రాజాం, న్యూస్‌టుడే: కొద్దిపాటు ఏమరపాటు నిండు ప్రాణాన్నే బలితీసుకుంది. రాజాం ఎస్సై వై.రవికిరణ్ శనివారం చెప్పిన వివరాల ప్రకారం.. మండలంలోని రాజయ్యపేటకు చెందిన టి.చిన్నారావు (35) విద్యుదాఘాతంతో శుక్రవారం మృతిచెందారు. పట్టణంలోని ఒక జూట్ కర్మాగారంలో కార్మికుడిగా పనిచేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు షిఫ్ట్ డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్లారు. అదే పరిశ్రమలో తాను ధాన్యం నిల్వ కోసం కొనుగోలు చేసిన పాత సింటెక్స్ ట్యాంకు తీసుకురావడానికి తిరిగి 6.30 గంటల ప్రాంతంలో పరిశ్రమకు ఎడ్లబండిని తీసుకుని వెళ్లారు. మరో ఇద్దరు కార్మికుల సాయంతో ట్యాంకును బండిపైకి చేర్చారు. ట్యాంకు కదులుతుందేమోనని అక్కడే ఉన్న తీగతో కట్టేందుకు ప్రయత్నించగా.. అది విద్యుత్తు స్తంభం తీగపై పడి విద్యుదాఘాతానికి గురయ్యారు. వెంటనే గుర్తించి ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఏమరపాటుతో చేసిన పనికి నిండు ప్రాణమే బలైందని అక్కడి వారంతా ఆవేదన చెందారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

EENADU Classifieds

AGRI BUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, ఎర్రచందనం, మహాగని, టేకు, కొబ్బరి, జామ, సీతాఫలం లభించును. 2 సం|| సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 81850 37777.

AUTO

VEHICLES FOR SALE

FOR SALE BOLERO DIESEL TANKER 2.2 Kl With New 2200 Ltrs Tank, New Preset & Printer Electronic, Digital Diesel Dispenser. ✆ PADMAKAR 9849126923

BUSINESS SERVICES

పాలు, స్వచ్ఛమైన ఆవుపాలు, గేదెపాలు, డోర్ డెలివరీ చేయబడును. 100% Pure Milk వెంటనే సంప్రదించండి ✆ 9392733188.

BUSINESS OFFER

ఇంటి నుండి పనిచేయండి నెలకు 50,000/- వస్తాయి, చదువు లేకపోయిననూ, ఎవరైననూ Work ఫ్రమ్ హోమ్. Ct: 8341699666.

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

EDUCATION

Open School (APIOS/ NIOS) 10th, Inter, Degree, PG, MBA, Polytechnic, B.Tech, MBBS, ANM, GNM, DMLT, BMLT, DRIT, BRIT, BOPTOM, All courses. Trustee Helpers, Education Jobs C: 7780352397.

TUITIONS

X, Inter, Degreeలకు Maths కోచింగ్ చెప్పబడును. (Both Media) 12 yrs. Exp. అత్యధిక ఉత్తీర్ణత కల్గిన సంస్థ ✆ 9392733188.

HEALTH & CARE

మందు మాన్పించబడును సెక్స్‌లో బలహీనంగా వున్నారా.. అద్భుత పరిష్కారం Mind Power, గంటస్తంభం పక్కన, VZM. ఫోన్: 8885555513.

NEURO

విశాఖ డాక్టర్స్ ప్లాజా న్యూరో క్లీనిక్ (NIMHANS) Dr. కోరాడ సురేష్‌కుమార్ M.D.D.M. (Neuro) మెదడు, నరములు మరియు వెన్నెముక వ్యాధి నిపుణులు ప్రతి శుక్రవారం మ|| 12 గం|| నుండి సా|| 5 గం|| వరకు జడ్డువారి వీధి, గుమ్మి దగ్గర, దాసన్నపేట రోడ్ కోట జం|| విజయనగరం 08922 - 274243, 9246667726

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్ Dr.Nirmala Vangapandu M.D(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM FOR APPOINTMENT : 63054 71147

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale Machine: Tata Hitachi Zaxis-370, 2017 Model, Good Running Condition. For Granite Quarries. Cell: 92469 31684, 92469 31686.

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, పరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

న్యూటన్ (SINGLE PHASE & THREE PHASE)



నువ్వుల పొట్టు తీయు మిషన్ Pulper తయారీదారులు: మారుతి ఇంజినీరింగ్ విజయనగరం Cell: 9848145523

REAL ESTATE

Buying & Selling of Plots / Flats (2 & 3 BHK) / Individual Houses & House Sites in & Around Vizag & Vizianagaram. ✆ 7569397533 / 7842473219.

SITE FOR SALE 1009 sq.yds Phoolbagh Colony, Swamy Layout, Ayyappa Nagar, Vizianagaram. ✆ 89777 73378 89777 73377

FLAT FOR SALE

1050Sft, 2BHK E/W Facing at Kommadhi, Madhurawada. VZM Teachers Layout, Ready to Occupy in 1 Month. Cont: 9849634330

Flat for Sale: Sai Sravani Residency, Flat F2, 2nd Floor, Sunkaraveedhi, Vizianagaram. Area 900 S.Ft. Ph: 99087 33147.

3BHK Premium Luxury Flats 1387 & 1493 Sft. at Daspalla Layout, Yendada. Ready to Occupy with Bank Loan, RERA, O.C. No GST. 9848974777.

1200 Sft. N/F, 1250 Sft. E/F 2 B/R 1650 Sft. E/F 3 BR Flats for sale at Vasantha Vihar Layout, Dharmapuri. Direct Builder Cont. 6309524887, 9502493355.

2/3 BHK Luxury Premium Apartments for sale Ready to move more amenities, Vizianagaram Town @ RTC Complex ✆ 9493707594.

2 BHK 1050 Sft. Flat 2nd Floor 10 Yrs. Old, @ 38 L, Car parking, no Lift, Opp. Road of Stadium, Nr. Narayana School Car Shedd, Madhurawada, VSKP ✆ 9004135096.

2 BHK Flat for sale at Pradeepnagar, Near H.way, 600 Sq. Y of Plot for sale behind Balaji Whole Sale Textile Market. Sq.Yard 11,000/- ✆ 8500099390, 9533176122.

2, 3 BHK, VZM జమ్మునారాయణపురంలో G-3 (డీలక్స్ ఫ్లాట్స్), 900, 1300 sft.లు వరుసగా 20, 28 Lks, N, S/F కార్ పార్కింగ్, లిఫ్ట్, అండర్ కన్‌స్ట్రక్షన్‌లో కలవు. Cont: 7032505552.

ఫ్లాట్ అమ్మబడును: 2 BHK, 900 Sft. నార్త్ ఫేసింగ్, గ్రౌండ్‌ఫ్లోర్, ఫాల్స్ సీలింగ్, 2 వీలర్ పార్కింగ్, సుంకరవీధి, మహారాణిపేట, VZM టౌన్ ✆ 9866394894, 9652327524.

విజయనగరం R.K.Township నందు First Floorలో 2 Bed Room Flats, 2 Flats అమ్మకమునకు కలవు. Cont : 9440805682, 9440805683.

VSP రైల్వేస్టేషన్ SVC సినిమా హాల్ ప్రక్కనే 400 Sft. బైక్ పార్కింగ్ 1 BHK N/E/F 2 బాత్ రూమ్స్ కొత్త ఫ్లాట్ 40 Ft. రోడ్డు ✆ 9393938358.

VSP- VZM ముడిదాం హైవేకి 50 Mts, 40 Feet Road, 1650+ 80, 1750+ 80, 3BHK- 10 Flats, ఎమినిటీస్ ఫ్రీ ✆ 9515938619.

HOUSE FOR SALE

VZM, దాసన్నపేట Main Roadలో 200 గ|| పాత ఇల్లు మరియు నోబులునగర్ నందు 300 గ|| ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. No Brokers, Contact: 9440011970.

ఇండిపెండెంట్ హౌసెస్ ఫర్ సేల్, 2 BHK (120, 135, 150, 167, 171 Sq.) 3 BHK (183, 220 Sq.), 4 BHK (233 Sq.) ఇన్ గేటెడ్ కమ్యూనిటీ. 1.5 KM ఫ్రమ్ గంటస్తంభం, VZM. నో మీడియేటర్స్. Cont: 9652265417.

LAND FOR SALE

విజయనగరం జిల్లా గజపతినగరం హైవేకి దగ్గరలో 11 ఎకరములు మామిడితోట, చుట్టూ కొండలు మధ్య Car లో direct గా తోట వరకు దారి కలదు. ఎకరా 33 లక్షలు. Owner. 9989367171.

400 Sq.Y (45x80) East/ North/ South Three Roads Corner Plot @ 8 Lakhs Only At Rollavaka, Vizianagaram. Ph: 9989499122

విజయనగరం కిర్తుబర్తిలో తారు రోడ్డుకు ఆనుకొని 2 ఎకరముల మామిడి తోట అమ్మకమునకు కలదు. సంప్ర|| 8555949005, 7658912066.

2 ఎకరాల భూమి గరివిడి నుంచి తాటిగూడ రోడ్డు నుంచి గర్భం వెళ్లే రోడ్డుకి కొద్ది దూరంలో కుమరాము విలేజ్ దగ్గర అమ్మకం. ✆ 9948195050.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర్లో వెంచర్‌కు అనువైన 6/10/15/20 ఎకరాల ల్యాండ్స్ అమ్మకానకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర|| ✆ 9949962492.

PLOT FOR SALE

Bhimili, Dorathota, 300 Sq.Yds, Compound Wall 45x60, North Facing, 33 Feet Road. Cont: 9848113976.

267 Sq.Yds West Facing Near main road, Sidhivinayaka Nagar, opp: Phoolbaugh, Vizianagaram. Cell : 8639814432.

225 Sq.Y North, East Corner Site for sale at K.L.Puram, Vizianagaram Cont: 8497961518.

కేవలం గజం రూ. 9000/- మాత్రమే భోగాపురం NH-16కి అతి చేరువలో తక్షణమే ఇల్లు నిర్మించుటకు ఇండ్ల స్థలంబు కలవు. ✆ 7842258866, 9705383555.

విశాఖపట్నం, విజయనగరం మధ్య ఎస్.కోట - చౌడూడి NH రోడ్ దగ్గరలో పచ్చని వాతావరణంలో ఫార్మ్ హౌస్ (లేదా) గెస్ట్ హౌస్‌కి అనుకూలమైన 50 సెంట్లు మరియు 1 ఎకరా ల్యాండ్ * సెంటు 75 వేలకు అమ్మకు కలదు. C : 6309634903, 6303940211.

విజయనగరం ప్రదీప్‌నగర్ మరియు పద్మావతినగర్ వసంత్ విహార్ వుడా అప్రూవ్డ్ లే అవుట్‌లో స్థలాలు అమ్మకమునకు కలవు. సంప్ర|| 9440139666, 9440305444.

388 Sq. Yds. N/F 100 Mts. to Highway, Ready to Construct Plot for Immediate Sale. @ Sivaji Nagar, Vizianagaram. Ph: 9700975507.

Sale- Sri Shanti Suvarnakuteer, 391 SY, WF, Pedada Vil, 3KM from Akkivaram Jn to VZM Road (LP 25/2011). (M) 9440746589.

Tagarapuvalasa Y Jn. Facing NH Bhoomatha Prashant Vihar 183, 180 Anandapuram @ Sontyam Bhoomatha Aroma Valley 167 Sq.Yd. Ph: 9866844433.

KVR Estates New Gated Community Venturesలో LUXURY Villa Plots for sale Swimming Pool, Club House రెడీ VZM, Chelluru Bypass ✆ 9493707594.

BUDA APPROVED PLOTS FOR SALE
బొబ్బిలి పట్టణానికి 4 కి.మీ|| దూరంలో కోమటిపల్లి బస్‌స్టాప్, ప్రముఖ విద్యాసంస్థలు దగ్గరలో బుడా అనుమతి పొందిన LP No: 09/2022 వెంచర్‌లో తక్షణం రిజిస్ట్రేషన్ & ఇంటి నిర్మాణానికి అనువైన ప్లాట్లు 167 చ||గ|| నుండి అమ్మకానికి కలవు.
ప్రత్యేకతలు:
★ 40 Ft BT రోడ్స్
★ 3 Phase Power
★ Bank Loan
TBR ROYAL CITY బొబ్బిలి. సెల్: 9642997746

రామవరం వద్ద (ఎస్.కోట రోడ్డులో) 200 ft బైపాస్ రోడ్డుకు ఆనుకొనియున్న VUDA L.P. లే-అవుట్ నందు 267 Sq.Yds E/F & 200 గ||లు S/F అమ్మకము కలదు. C : 9908177769.

విశాఖ చుట్టు ప్రక్కల VMRDA అప్రూవుడ్ ఇళ్ల స్థలాలు స్పాట్ / వాయిదాలతో & బ్యాంక్ లోన్ సదుపాయంతో అమ్మకం. గరిమెళ్ళ పద్మావతి 9493640700, 9493640600.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన భోగాపురం వెంపడం విలేజ్‌లో గజం: కేవలం: 6,999/- రూపాయలు. స్పాట్ రిజిస్ట్రేషన్ మాత్రమే: Cont: 9346348999.

భోగాపురం ఇంటర్నేషనల్ Airportకి అతి సమీపంలో National Highwayకి 1.5 KM Distanceలో Vempadam Village వద్ద 100 చ||గ|| 8,99,999/- కే ఇంటి స్థలం కలదు. Cont : 8247013940, 9666959299.

విజయనగరం నెల్లిమర్ల నందు అందుబాటు ధరలో 100 గజముల ఇళ్ల స్థలములు అమ్మకమునకు కలవు. Ph: 8977339289

VZM టౌన్ దరి బెల్లూరు న్యూ బైపాస్ 200 ft రోడ్ ఫేసింగ్ 50 ఎ|| గేటెడ్ కమ్యూనిటీ వుడా లే అవుట్, పార్క్, స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్ చుట్టూ కాంపౌండ్‌తో 400 గజాలు సైట్ అమ్మకానికి కలదు. ✆ 7799551096.

VZM టౌన్, ఫూల్‌బాగ్ సాయినగర్ కాలనీలో (15x60) (100 చ||గ||) N/F మరియు YSR నగర్ దరి సప్తగిరి గ్రీన్‌సిటీ, ఫేజ్-IIలో 18x33 (66 చ||గ||) S/F అమ్మకానికి కలదు. ✆ 8919058186.

గుర్ల BBR VUDA Lay Out Sites, VZM ఫూల్‌బాగ్, సుబ్రహ్మణ్యస్వామి టెంపుల్ దగ్గర Site, మరియు స్వామి లే - అవుట్‌లో సైట్స్ అమ్మకమునకు కలవు. C: 9505511108.

COMMERCIAL SPACE FOR SALE

4500 Sft. Commercial Building for Sale. 3 Roads Corner at Daspalla Layout, Yendada. Ready to Occupy with Bank Loan. ✆ 9848974777.

WANTED

ప్రముఖ నిర్మాణ సంస్థకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరాలలో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం కొరకు స్థలం కావలెను. ✆ 82977 01800.

TO LET

COMMERCIAL

Ready made Garments Shop size 12x18 Near Railway Station opp. Yamini Lodge, Vizianagaram. Con : 8639687773, 7013552656.

JOBS

మా సంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, డాక్యుమెంట్ కలెక్షన్ మేనేజర్స్ కావలెను. వ|| 25 సం||లోపు. జీ|| 20K to 35K. భోజన, వసతి కలదు. సెల్. 8639843342.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220

వైజాగ్, VZM, SKLM జిల్లాలో Govt. రెసిడెన్షియల్స్, స్కూల్సులో కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు స్టాఫ్ నర్సులు కావలెను. B.Sc నర్సింగ్, GNM, ANM, MLT, DMLT, MNO, FNO, BDM- ఫార్మసీ కావలెను. జీతం: 17- 35 వేలు, ✆ 7396397444, 9160002280.

మా బ్యాంకింగ్ రిటైల్ Asst. లో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్- 20, టెలికాలర్స్- 30, ప్రొసెసింగ్ మేనేజర్స్- 20, బ్రాంచి మేనేజర్స్- 5, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ వ|| 23 సం||లోపు M/F కావలెను. జీతం: 20K- 30K, భోజన, వసతి కలదు. ఫోన్ 8639843342.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ శ్రీసూర్య డెవలపర్స్ విజయనగరం నందు G.M, S.M, టెలికాలర్స్‌గా పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ఆకర్షణీయమైన కమీషన్‌తో పాటు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వబడును. ✆ 9154443344.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం||ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

ADMS ఎలక్ట్రికల్ వెహికల్ మార్కెటింగ్ చేయుటకు (MLM లీడర్స్, LIC, అగ్రోల్డ్) టీం లీడర్స్ కావలెను. జీతం: 20K+ ఇన్సెంటివ్స్ ✆ 8897221102, 7989477088.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం.18K. ✆ 96402 58899, 96404 68899.

విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, జీప్ డ్రైవర్స్-3, హెల్పర్స్-5. 30 సం||లోపు. జీ: 18-25,000/- ట్రైనింగ్ / భోజనం/ వసతి-ఫ్రీ. ✆ 91771 77244.

శ్రీనివాస హోంకేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

Tea Masters (జీతం 9000/-) హెల్పర్స్ (జీతం 6000/-) విజయనగరం టౌన్‌లో Tea Time Shopలో పనిచేయుటకు కావలెను. సంప్రదించండి. సెల్ 8142014567.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్‌లో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్, పెయింటర్స్, కార్పెంటర్స్, తాపీమేస్త్రీలు అర్జెంట్‌గా కావలెను. ✆ 9392733188.

FACULTY/ TEACHERS

Need Pre Primary Teachers, Qualification Degree Must Fresher / Experience Salary 7K, Work at VZM Local. Cont: 9866240948.

TOURS AND TRAVELS

TOUR OPERATORS

పూరి- కోణార్క్ యాత్ర- 7/10-3 రో|| 8 క్షే|| గిరిజాదేవి (శక్తి పీఠం)- చిలకా సరస్సు- లింగరాజ్ టెంపుల్- సాక్షి గోపాల్- భువనేశ్వరి ట్రావెల్స్. Ph: 9849656525, 8121566525.

బొబ్బిలి
• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

ఇసుక రీచ్ పరిశీలన

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం మండలంలోని రీచ్‌లో ఇసుక అందుబాటులో లేదని, ఈ విషయాన్ని కలెక్టరు, జేసీలకు తెలియజేస్తానని ఆర్డీవో వీఎస్ఎస్ రామ్మోహన్‌రావు చెప్పారు. శనివారం కుసుమూరు ఇసుక రీచ్, వేగావతి నది పరిసరాలను పరిశీలించారు. గనులశాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పరిస్థితిని తెలుసుకున్నారు. ఉప తహసీల్దారు జి.సత్యనారాయణ, సర్వేయరు వెంకటరమణ, వీఆర్వోలు, గ్రామ పెద్దలు ఉన్నారు.


నది పరిసరాలను పరిశీలిస్తున్న ఆర్డీవో తదితరులు

రక్తం గ్రూపు తెలుసుకోవాలి

రాజాం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తమ రక్తం గ్రూపు ఏదో తెలుసుకోవాలని జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.సీఎల్‌వీఆర్ఎస్‌వీ ప్రసాద్ సూచించారు. బ్లడ్ గ్రూప్ నిర్ధారణ కార్డులను శనివారం విద్యార్థులకు అందజేశారు. రాజాంలో 1,200 మంది రక్త నమూనాలు పరీక్షించి గ్రూపు ఏదో తెలియజేశామని రెడ్‌క్రాస్ సంస్థ రాజాం శాఖ అధ్యక్షుడు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా
(10 AM TO 1 PM)

బొబ్బిలి	- 80085 74367
గజపతినగరం	- 80085 74332
రాజాం	- 80085 74308
గరివిడి	- 80085 74348

? రామవరం ఉన్నత పాఠశాల రహదారిపై మురుగునీరు ప్రవహించడంతో దుర్గంధం వెదజల్లుతోంది. - **స్థానికులు**

● తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి మురుగు రాకుండా చర్యలు చేపడతాం. - **భానోజీరావు, ఈవోపీఆర్డీ**

– న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? గుజ్జంగివలస ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేక పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. - **స్థానికులు**

● సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - **భానుప్రకాశ్, ఎంఈవో**

– న్యూస్‌టుడే, గుర్ల



? కారాడ పంచాయతీ కొత్త ఊరులోని మురుగు కాలువ గడ్డి, పచ్చి మొక్కలతో నిండిపోయింది. వాడుక, వర్షం నీటి నిల్వతో దోమల బెడద ఎక్కువగా ఉంది. - **స్థానికులు**

● పరిశీలించి వెంటనే పూడికలు తొలగిస్తాం. - **భాస్కరరావు, ఈవోపీఆర్డీ**

– న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

? శ్రీహరినాయుడు చెరువు గట్టు భారీ వర్షాలకు కోతకు గురైంది. గట్టును పటిష్ఠపరిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. - **శ్రీహరినాయుడుపేట రైతులు**

● చెరువు గట్టును పరిశీలించి పటిష్ఠపరిచేందుకు చర్యలు తీసుకుంటాం. - **రాజేష్, ఏఈ**

– న్యూస్‌టుడే, సంతకవిటి


? జాతీయ రహదారిపై దీపాలు వెలగడం లేదు. - **రామారావు, పురిటిపెంట**

● సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వెంటనే సరిచేసి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **శివకుమార్, ఏడీఈ**

– న్యూస్‌టుడే, గజపతినగరం

మురుగులో తాగునీటి పైపులు

నేటిచిత్రం



గజపతినగరం మండలం కెంగువ గ్రామ మజ్జి వీధిలోని మురుగు కాలువ ఇది. ఇందులోనే తాగునీటి పైపులైను ఉంది. ఆరు నెలలుగా కాలువలో మురుగు తొలగించలేదు. పైపులైను లీకుల వల్ల తాగునీటి పైపుల్లోకి మురుగు వెళ్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు గత కొంత కాలంగా తాగునీరు సక్రమంగా రావడంలేదని తెలిపారు. ఈ విషయాన్ని ఈవోపీఆర్డీ సుదర్శన్ వద్ద ప్రస్తావించగా.. పైపులైను మరమ్మతుల నిమిత్తం నీటి సరఫరాను నిలుపుదల చేశారని, పైపులైను మార్గాన్ని మార్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

కుగ్రామాల్లోనూ సీసీ కెమెరాలు

ఇక చీకటి వ్యాపారాలకు కళ్లెం

ముఖాముఖి

న్యూస్‌టుడే, బొబ్బిలి

దొంగతనాలు, మద్యం అక్రమ అమ్మకాలు వంటి చీకటి వ్యాపారాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని బొబ్బిలి సీఐ సతీష్‌కుమార్ తెలిపారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఆయన బొబ్బిలి ప్రాంతంలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వివరించారు.



నివేదిక పంపాం

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. దీనివల్ల ఇసుక, మద్యం అక్రమ రవాణా వంటివి గుర్తించొచ్చు. పట్టణం, మండలంలో అమర్చేందుకు సుమారు 500 కెమెరాలకు ప్రతిపాదనలు పంపించాం. వీటికి ఎంత ఖర్చవుతుంది? ఎంత నిధులు అవసరమో ఎస్పీ వకుల్ జిందాల్‌కు నివేదిక పంపాం. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో దాదాపు 35 పనిచేయడం లేదు. వాటి బాగుకు చర్యలు తీసుకుంటాం.

ప్రత్యేక విభాగం

పట్టణంలో ట్రాఫిక్ పెద్ద సమస్యగా మారింది. నియంత్రణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశాం. మార్కెట్‌లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. రద్దీ సమయాల్లో లారీలను అనుమతించేది లేదని స్పష్టం చేశాం. ఆర్టీసీ కాంప్లెక్సు, చర్చిసెంటర్, గొల్లవీధి కూడలి, కంచరవీధి వేంకటేశ్వరస్వామి ఆలయం, పారాది వంతెన వంటి ప్రాంతాల్లో తరచూ సమస్య వస్తోంది. వాహనాలు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటాం.

సైబర్ నేరాల నియంత్రణ

బొబ్బిలి ప్రాంతంలో సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి చేస్తున్నాం. చాలామంది ఆన్‌లైన్‌లో వస్తున్న యాప్‌ల బారిన పడి రూ.లక్షలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. పేకాట శిబిరాలపై నిఘా పెంచాం. వీటిపై సమాచారం ఇస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం. చరవాణులకు వచ్చే సందేశాలు చూసి మోసపోతున్నారు. అత్యాశకు వెళితే నష్టపోతారు.

అక్రమ తవ్వకాలపై..

ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలకు ఎవరు పాల్పడినా ఊరుకునేది లేదు. ఇటీవల 10 ట్రాక్టర్లను సీజ్ చేశాం. న్యాయస్థానం వారికి అపరాధ రుసుములు విధించింది. రాత్రి పూట నిఘా పెంచుతాం. అక్రమంగా మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయి. దీపావళి నేపథ్యంలో అనుమతి లేకుండా టపాసుల తయారీ, విక్రయాలకు పాల్పడితే ఉపేక్షించం. అందరూ దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి. డీజేలు, అశ్లీల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తాం.

గంజాయికి దూరంగా..

బొబ్బిలి ప్రాంతంలో చాలామంది యువత గంజాయికి బానిసలు అవుతున్నారు. ఇటీవల పట్టుబడ్డ కేసుల్లో వారే ఎక్కువగా ఉన్నారు. అందుకే అలాంటి వారికి కౌన్సిలింగు ఇచ్చి మార్పు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాం. ఇటీవల 'సంకల్పం' అనే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి అవగాహన కల్పించాం. అన్ని కళాశాలల్లో సదస్సులు ఏర్పాటు చేయనున్నాం. గంజాయి రవాణా, వాడకాన్ని అరికట్టేందుకు పాతబొబ్బిలి వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేసి 24 గంటల తనిఖీలు నిర్వహిస్తున్నాం.



ఆదిత్యుడిని తాకిన కిరణాలు

గరివిడిలోని శ్రీ విద్యా సౌరశక్తి పీఠంలో సూర్యనారాయణస్వామి ఆలయంలోని మూల విరాట్‌ను శనివారం సూర్య కిరణాలు తాకాయి. ఈ అద్భుత ఘట్టాన్ని చూసేందుకు స్థానికులు, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. పీఠం నిర్వాహకులు వి.సూర్యనారాయణ శర్మ పూజలు చేశారు. – న్యూస్‌టుడే, గరివిడి,

అదనపు భవనాలకు మోక్షమెప్పుడో?



వాసుదేవపట్నంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల అదనపు భవనాలివి. నాలుగేళ్ల కిందట ఈ పాఠశాలకు నాలుగు అదనపు భవనాల నిర్మాణానికి ఎస్ఎస్ఏ నిధులు రూ.48 లక్షలు మంజూరు చేశారు. నిధుల సమస్యతో మూడేళ్లుగా పనులు నిలిచిపోయాయి. ఇందుకోసం తీసుకువచ్చిన ఇనుప గజాలు తుప్పుపట్టి పాడైపోతున్నాయి. సరిపడా వసతి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, నిధులు మంజూరైతే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్ఎస్ఏ జేఈ దాలయ్య తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

ప్రమాదకరంగా నియంత్రిక



రాజాం మండలం ఆగూరు ప్రాథమికోన్నత పాఠశాల వద్ద విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. పాఠశాల ప్రహరీని ఆనుకొని ఈ నియంత్రిక ఉండడంతో ఎప్పుడు, ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వేరే చోటుకు మార్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. విద్యుత్తు శాఖ ఏఈ సురేష్ వద్ద ప్రస్తావించగా గ్రామ సర్పంచితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

వరద బాధితులకు విరాళాలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: విజయవాడ వరద బాధితుల సహాయార్థం బొబ్బిలి పట్టణం మల్లంపేట గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు రూ.50 వేలు, వి.మహేశ్, వెంకటరమణ రూ.20 వేలు ఎమ్మెల్యే బేబినాయనకు అందించారు. తెర్లాం మండలం నందబలగ గ్రామానికి చెందిన పి.కాశినాయుడు, ఎ.నూకంనాయుడు, వి.ఆనందరావు, ఎం.అనంతకుమార్, సి.పోలినాయుడు, జి.అప్పలనాయుడు రూ.30వేలు, రామన్నవలస తెదేపా నాయకులు సంగం నాయుడు, టి.సత్యనారాయణ, కె.సురేష్ రూ.10,500, కొల్లివలస ప్రజలు రూ.6 వేలు అందజేశారు.


ఎమ్మెల్యేకు రూ.50 వేలు అందజేస్తున్న మల్లంపేట తెదేపా నాయకులు

సమస్యలు తెలియజేయండి


ఫిర్యాదు పెట్టె ఏర్పాటు చేసిన డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: విద్యార్థులు ఎవరైనా సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ఫిర్యాదుల పెట్టె ద్వారా తెలియజేయాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని పలు చోట్ల ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేశారు. ఆపై సాయి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన కల్పించి, వాటికి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

7 నుంచి శిక్షణ

గంట్యాడ: పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 7 నుంచి 10 వరకు ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆర్వీ రమణమూర్తి తెలిపారు.

చెక్కులు అందజేత

గంట్యాడ గ్రామీణం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు పనిచేస్తాయని లక్కిడాం సొసైటీ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. 2021లో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అమ్మిన మురపాక గ్రామ రైతులకు శనివారం రవాణా కళాసీ ఛార్జీల చెక్కులను అందజేశారు.

బాల కార్మికుల గుర్తింపు

బొబ్బిలి: పట్టణంలోని ఆరు దుకాణాల్లో పనిచేస్తున్న ఆరుగురు బాల కార్మికులను గుర్తించినట్లు సీఐ సతీష్‌కుమార్ తెలిపారు. సహాయక కార్మిక అధికారి గౌరీశంకర్, ఐసీడీఎస్ ప్రతినిధి వెంకటరమణతో కలిసి దాడులు చేశారు. యజమానులపై కేసులు నమోదు చేశారు.

కలెక్టరుకు ఫిర్యాదు

గుర్ల: పాలవలస కార్యదర్శి సన్యాసిరావు గ్రామసభకు హాజరు కాకుండా వేరే చోట అనధికారికంగా చేపల చెరువులు వేలం వేశారని గ్రామస్థుడు టి.శ్రీనివాసరావు, వార్డు సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

మద్యం సీసాలు ధ్వంసం

రాజాం: సర్కిల్ కార్యాలయంలో 1,215 మద్యం సీసాలను డీఎస్పీ ఎస్.రాఘవులు ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. వీటిని 172 కేసుల్లో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సీఐ కె.అశోక్‌కుమార్ ఉన్నారు.

8న ప్రజా దర్బార్

రామభద్రపురం: మండల పరిషత్తు కార్యాలయంలో ఈనెల 8న ఎమ్మెల్యే బేబినాయన సమక్షంలో ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రత్నం తెలిపారు.

నిలకడగా నీటిమట్టం

గంట్యాడ: తాటిపూడి జలాశయం నీటిమట్టం 295.50 అడుగుల వద్ద నిలకడగా ఉంది. 296 అడుగులకు చేరడంతో అధికారులు రోజుకి 200 క్యూసెక్కుల చొప్పున సముద్రంలోకి రెండు రోజుల కిందట విడిచిపెట్టారు. ఆశించిన వర్షాలు లేకపోవడంతో శనివారం ఉదయం నీటి విడుదలను నిలిపివేశామని ఏఈ తమ్మునాయుడు తెలిపారు.

ఎన్‌సీసీ శిబిరానికి పయనం

చీపురుపల్లి: టెక్కలిలోని ఇంజినీరింగ్ కళాశాలలో 14వ ఆంధ్ర ఆర్మీ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్‌సీసీ ప్రత్యేక శిబిరానికి చీపురుపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు 52 మంది పయనమైనట్లు అధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

బొబ్బిలి, న్యూస్‌టుడే: విజయనగరంలో గత నెల 25న జరిగిన జిల్లాస్థాయి త్రైక్వాండో పోటీల్లో బొబ్బిలికి చెందిన పలువురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శనివారం ఎమ్మెల్యే బేబినాయన క్రీడాకారులను అభినందించారు. ఎంపికైన వారిలో అండర్-14 విభాగంలో షేక్ అబ్దుల్లా, రెడ్డి సృజన అర్హత సాధించారు. ఆదివారం నుంచి తిరుపతిలో జరగనున్న పోటీలకు వీరు హాజరుకానున్నట్లు కోచ్ సుధాకర్ తెలిపారు. ● ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళింగ వైశ్య భవనంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు, అబ్దుల్ కలామ్, మదర్ థెరిసా సేవా అవార్డుల గ్రహీత జేసీ రాజును ఎమ్మెల్యే బేబినాయన సత్కరించారు.

అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం


ఎంపీపీని ప్రశ్నిస్తున్న తెదేపా ఎంపీటీసీ సభ్యుడు బి.శంకరరావు

రామభద్రపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యల్ని ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చినా పరిష్కరించడం లేదని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఎంపీపీ సి.లక్ష్మణరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల నిధులు రూ.2 లక్షలు రొంపల్లిలో అయ్యప్పగుడికి ఎలా కేటాయించారని తెదేపా ఎంపీటీసీ బి.శంకరరావు ఎంపీపీని ప్రశ్నించారు. సోలార్ పలక మంజూరు చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని మామిడివలస ఎంపీటీసీ సభ్యుడు ఎం.తిరుపతిరావు మండిపడ్డారు. మామిడివలసలో కుళాయిలు వేయాలని, రొంపల్లికి లైన్‌మెన్ కావాలని, రామభద్రపురం కనిమెరక వీధిలో శిథిలమైన మూడు విద్యుత్తు స్తంభాలు మార్చాలని కోరారు. మిర్తివలస, కోటశిర్లాంలో చేసిన భూసర్వేలో అన్నీ తప్పులే ఉన్నాయని, వీటిని సరిచేయాలని సర్పంచులు మజ్జి రాంబాబు, తాడ్డి తిరుపతమ్మ తహసీల్దారు సులోచనారాణి దృష్టికి తీసుకొచ్చారు. జడ్పీటీసీ సభ్యురాలు ఎ.సరస్వతి, ఎంపీడీవో రత్నం, డీఈ అప్పయ్య, సీడీపీవో రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలపై అవగాహన

గజపతినగరం, న్యూస్‌టుడే: ప్రత్యేక ఉపాధి అవకాశాలపై సంఘాలకు అవగాహన కల్పించేలా పనిచేయాలని గజపతినగరం వెలుగు ప్రాంతీయ సమన్వయకర్త రవికుమార్ అన్నారు. గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ, రామభద్రపురం, బాడంగి మండలాలకు చెందిన వెలుగు ఏపీఎంలు, సీసీలు, సిబ్బందితో సమావేశమై, మాట్లాడారు. ప్రత్యేక సంఘాల సభ్యులకు స్త్రీనిధి రుణాలతోపాటు ఇతర రుణాలకు సంబంధించిన వివరాలు తెలియజేయాలన్నారు. ఏపీఎం ఇందిర తదితరులు పాల్గొన్నారు.

జీవామృతంతో పంటలకు మేలు


రేగిడి, న్యూస్‌టుడే: జీవామృతంతో పంటలకు మేలు చేకూరుతుందని ఈపీడీ ప్యారీ క్షేత్రస్థాయి అధికారులు అన్నారు. ఖండ్యాంలో జరిగిన కార్యక్రమంలో చెరకు పంటలో జీవామృతం ఉపయోగాలు వివరించారు. గుళ్లపాడు క్లస్టర్ ప్రకృతి సేద్యం ఐసీఆర్‌పీ పి.తవిటినాయుడు, రమణ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిచి అవస్థలు

మెరకముడిదాం, న్యూస్‌టుడే: సోమలింగాపురం విద్యుత్తు ఉపకేంద్రం కాలిపోవడంతో రెండు రోజులుగా పలు గ్రామాలకు సరఫరా నిలిచిపోయింది. శుక్రవారం సాయంత్రం నుంచి సమస్య ఏర్పడటంతో శ్యామాయవలస, ఊటపల్లి, గాదెలమర్రివలస, మెరకముడిదాం, ఎం.పాలెం, ఎం.రావివలస, ఎం గదబవలస, బుద్దాయనివలస, శివ్వందొరవలస, సోమలింగాపురం, గాతాడ, కొండలావేరు, బాడాం, భగీరథపురం గ్రామాల్లో విద్యుత్తు లేక సాగు, తాగునీటికి ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు తెలిపారు. కొత్త నియంత్రిక అందుబాటులో లేదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని ఏఈ రమేష్ తెలిపారు.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

బొబ్బిలి, న్యూస్‌టుడే: విపత్తులు, అత్యవసర సమయాల్లో అండగా, ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రెడ్‌క్రాస్ సంస్థ పనిచేస్తోందని సంబంధిత జిల్లా అధ్యక్షుడు కేఆర్‌డీ ప్రసాద్ అన్నారు. శనివారం రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. రెడ్‌క్రాస్ సంస్థ దేశంలో 1,100 శాఖలతో సేవలు అందిస్తోందని తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. రోటరీ కార్యదర్శి ప్రదీప్‌కుమార్, చంద్రశేఖర్, నాగరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.


గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

మాదకద్రవ్యాలతో జీవితాలు చిత్తు


అంబేడ్కర్ కూడలిలో నృత్య ప్రదర్శన

రాజాం, న్యూస్‌టుడే: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ ఎస్.రాఘవులు సూచించారు. జీసీఎస్ఆర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో విద్యార్థులు చదవాలని చెప్పారు. ప్రిన్సిపల్ ఎం.పురుషోత్తమరావు, అధ్యాపకులు, సీఐ కె.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ కూడలిలో నృత్య ప్రదర్శన చేపట్టారు.

మహాలక్ష్మి.. మనసా స్మరామి

దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం దుర్గాదేవికి కుంకుమ పూజలు, అర్చనలు చేశారు. తల్లి విగ్రహాల దగ్గర భవానీ భక్తులు భజనలు నిర్వహించారు. ఆలయాలు మహిళలతో రద్దీగా కనిపించారు.
– న్యూస్‌టుడే, చీపురుపల్లి, గ్రామీణం, రాజాం, బొబ్బిలి


అన్నపూర్ణగా మానసాదేవి


చీపురుపల్లి కనకమహాలక్ష్మి


ప్రత్యేక అలంకరణలో బొబ్బిలి దేశతల్లి


రాజాంలో కనకదుర్గ

బాధ్యతల స్వీకరణ

చీపురుపల్లి, గుర్ల, న్యూస్‌టుడే: చీపురుపల్లి ఎంపీడీవోగా ఎ.సరళ, ఈవోపీఆర్డీగా ఐ.సురేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ● గుర్ల ఎంపీడీవో కె.శేషుబాబు, ఈవోపీఆర్డీ కె.ఎస్.ఎస్.అన్నపూర్ణ బాధ్యతలు చేపట్టారు. ● చీపురుపల్లి డీఎల్‌డీవోగా కె.హేమసుందరరావు బదిలీపై వచ్చారు. ● **రామభద్రపురం, సంతకవిటి:** రామభద్రపురం ఎంపీడీవోగా ఎం.రత్నం, సంతకవిటి తహసీల్దారుగా బి.సత్యం బాధ్యతలు చేపట్టారు. ● **గరివిడి:** గరివిడి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సుబ్రహ్మణ్యంను ఈవోపీఆర్డీ పుష్పాంజలి, కార్యదర్శులు సత్కరించారు. ● **వంగర:** మండలంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి ఆనందరావుతోపాటు వంగర ఏపీఎం చక్రపాణి, రెవెన్యూ పరిశీలకుడు మురళీధర్, డిప్యూటీ తహసీల్దారు సుందరరావు బదిలీపై వెళ్లారు. వీరి స్థానాల్లో ప్రభాకర్, మంగమ్మ, రామారావు వచ్చారు.

ఇళ్ల నిర్మాణాలు ఏం చేద్దాం..?

అయోమయంలో ముచ్చర్ల, వేమలి లబ్ధిదారులు

న్యూస్‌టుడే, గజపతినగరం


పైకప్పు స్థాయిలో జగనన్న కాలనీలో ఇళ్లు

గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలనే ఉద్దేశంతో మండలంలోని ముచ్చర్ల గ్రామంలో 32 మందికి స్థలాలు మంజూరు చేసింది. నిర్మాణాలు పూర్తి చేస్తామని అనధికారికంగా ఓ గుత్తేదారు ముందుకు వచ్చారు. స్లాబ్‌స్థాయి వరకు నాణ్యత లేకుండా నిర్మించి తొలి ఏడాదిలోనే బిల్లులు తీసుకున్నారు. తర్వాత నిర్మాణాలను పక్కన పెట్టేశారు. రెండేళ్లుగా వాటిని పట్టించుకోకపోవడంతో భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయని గతంలో జనసేన పార్టీ నేతలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ పూర్తయిన తర్వాత.. నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించి బాధ్యులు, అధికారులపై కలెక్టర్ చర్యలు చేపట్టారు.

ఇదీ పరిస్థితి

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో రానున్న కాలంలో 2.0 పథకంలో భాగంగా ఇళ్ల నిర్మాణాలు చేపడతామని తెలిపింది. ఇప్పటికే లబ్ధిదారులుగా ఉన్నవారు ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు పూర్తి చేయాలని, లేకపోతే వారిని 2.0 పథకంలో చేర్చమని తెలియజేసింది. ప్రస్తుతం స్లాబ్ దశలో ఉన్న పనులు పూర్తి చేసేలా అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. కానీ పనులు చేపట్టిన గుత్తేదారు ముందుకు రాకపోవడంతో ఏం చేయాలో తెలియని స్థితిలో లబ్ధిదారులు ఉన్నారు. ఇదే గుత్తేదారు వేమలి గ్రామంలోనూ 26 ఇళ్ల నిర్మాణాలు చేస్తానని ముందుకు వచ్చి పనులు సగంలో వదిలేశారు. ప్రభుత్వం నిబంధనలు విధించిన నేపథ్యంలో ఏం చేయాలో తెలియక వీరంతా అయోమయానికి గురవుతున్నారు. ఈ విషయం గృహ నిర్మాణ శాఖ ఏఈ సత్యనారాయణ వద్ద ప్రస్తావించగా. ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు.

విజయనగరం

●విజయనగరం ●నెల్లిమర్ల ● ఎస్.కోట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	80085 74319

? మోపాడలో కాలువలు ముసుకుపోయి నిండి అధ్వానంగా ఉన్నాయి. - స్థానికులు

● పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. - వై.భవాని, ఎంపీడీవో - న్యూస్‌టుడే, డెంకాడ

? చాకివలస ప్రధాన రహదారిపై వీధి దీపాలు వెలగడంలేదు. - రామరాజు, భోగాపురం

● తక్షణమే పరిశీలించి బాగుచేస్తాం. - సురేష్, పంచాయతీ ఈవో - న్యూస్‌టుడే, భోగాపురం

కాలువలు శుభ్రం

స్పందనకు వందనం

లక్కవరపుకోట: తెర్లాం గ్రామంలో కాలువలు ముసుకుపోయి నిండిపోయి.. దోమల బెడదతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'మేమున్నాం.. మీకుతోడుగా'కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ విస్తరణాధికారి జ్ఞానేశ్వరరావు స్పందించి కాలువలు శుభ్రం చేయించారు.

8న ఉద్యోగ మేళా

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వివిధ కంపెనీల్లో ఉద్యోగాల కోసం ఈనెల 8న విజయనగరం ప్రభుత్వ జిల్లా కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రశాంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల వయసు, ఐటీఐ, పదోతరగతి, ఇంటర్, డిగ్రీల్లో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు ధ్రువపత్రాలతో ఉదయం 9 గంటలకు కళాశాలకు హాజరవ్వాలని సూచించారు. వివరాలకు 79956 91295, 99888 53335 నంబర్లను సంప్రదించాలన్నారు.

బాధ్యతల స్వీకరణ

లక్కవరపుకోట, డెంకాడ, న్యూస్‌టుడే: ఎల్.కోట ఉప తహసీల్దారుగా శనివారం టి.రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ● డెంకాడ మండలంలోని సింగవరం పంచాయతీ కార్యదర్శిగా షేక్ వహీదారెహ్మాన్, జొన్నాడ కార్యదర్శిగా వాసు, గుణుపూరులో లక్ష్మణరావు, చొల్లంగిపేటలో జయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు.

అందరి సహకారంతో నగరాభివృద్ధి


ఈఈ రాయల్‌బాబు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: అందరి సహకారంతో నగరాభివృద్ధికి కృషిచేస్తానని నగర పాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఈఈ టి.రాయల్‌బాబు అన్నారు. శనివారం ఆయన తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. విశాఖ ప్రజారోగ్య డివిజన్‌లో ఈఈగా పనిచేసే బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు వేగవంతమయ్యే విధంగా చూస్తామన్నారు. అనంతరం కమిషనరును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన కె.శ్రీనివాసరావును విశాఖపట్నం ప్రజారోగ్య సర్కిల్ డిప్యూటీ ఎస్ఈగా నియమించారు.

అంగన్‌వాడీలకు.. కొత్తహంగులు

న్యూస్‌టుడే, కొత్తవలస

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలను 'సక్షం' (స్ట్రెంథెనింగ్ అడ్వాన్స్‌డ్ నాలెడ్జ్ ఫర్ సస్టైనబుల్ హెల్త్ మేనేజ్) కేంద్రాలుగా ఎంపిక చేసింది. ఇందులో భాగంగా వియ్యంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 35 కేంద్రాలను సక్షం కింద మార్చారు. ఇవి చిన్నారులను ఆకట్టుకుంటున్నాయి.


అర్ధచంద్రాకారం బల్లలు, కుర్చీలు

ఎంపికైన కేంద్రాలు

కొత్తవలస మండలంలో అప్పన్నదొరపాలెం, బలిఘట్టం, కంటకాపల్లి, కొత్తూరు, దెందేరు, గనిశెట్టిపాలెం, కొత్తవలస-1, 4, మునిసిరం-2, నిమ్మలపాలెం, తుమ్మికాపల్లి-2, ఉత్తరాపల్లి. లక్కవరపుకోట మండలంలో భీమాలిపాలెం, కళ్లేపల్లి, ఖాసాపేట-1, లక్కవరపుకోట-5, రంగరాయపురం-1, గంగుబూడి, గనివాడ, కె.ఎం.వి.పాలెం, రంగాపురం, కిత్తన్నపేట-1, రేగ, సంతపేట.. వేపాడ మండలంలో అరిగిపాలెం, బొద్దాం-2, కేజే పూడి, ముకుందపురం, బల్లంకి-1, చినగుడిపాల, నల్లబిల్లి-1, సోంపురం, అగ్రహారం, దుంగాడ, వేపాడ-2, 3 కేంద్రాలను ఎంపిక చేశారు.



కల్పించిన సదుపాయాలు..

సక్షం పథకంలో ఎంపికైన కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సదుపాయాలు కల్పించాయి. చిన్నారులకు బాల్యారంభ దశ సంరక్షణ, విద్య బోధనలో భాగంగా కుర్చీలు, చిన్నారులకు అనుగుణంగా ఉండే బల్లలు, పరుపులు తదితర వసతులు ఏర్పాటు చేశారు. సురక్షితమైన తాగునీటిని అందించేందుకు మంచినీటిని శుద్ధి చేసే యంత్రాలను సమకూర్చారు. బాలలను ఆకట్టుకునే విధంగా బోధించడానికి ఎల్ఈడీ స్మార్ట్ టీవీలను పది కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. పిల్లల శారీరక, మానసిక, భావనాత్మక అభివృద్ధికి దోహదం చేసేలా కేంద్రాలను ఆకర్షణీయంగా వివిధ రకాల బొమ్మలు, చిత్రాలు, ఆట వస్తువులతో అలంకరించారు. పోషణ వాటిక పేరుతో కేంద్రాల ఆవరణలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలు పెంచుతున్నారు. ఇక్కడ పండిన వాటిని బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలకు పోషకాహారంగా అందజేస్తారు. ఆవరణలో వాననీటి సంరక్షణ కోసం గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో పిట్‌లు తవ్వించారు.

లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహణ..

సక్షం పథకంలో ఎంపికైన కేంద్రాల్లో ప్రతిపాదిత మార్పులు చేశారు. పది కేంద్రాలకు మాత్రమే ప్రస్తుతానికి ఎల్ఈడీ టీవీలు వచ్చాయి. మిగిలిన సదుపాయాలు అన్నింటికీ కల్పించారు. నిర్దేశించిన లక్ష్యాల అనుగుణంగా ఈ కేంద్రాలను నిర్వహించాలి.

- రంగాని ఉమాదేవి, సీడీపీవో, వియ్యంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు

తాత్కాలిక కోర్టు భవనం ప్రారంభం


ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలోని గ్యాస్ ఏజెన్సీ సమీపంలో తాత్కాలిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికళ్యాణ్ చక్రవర్తి, స్థానిక న్యాయమూర్తి సబ్బవరపు వాణి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఇక్కడికి మార్చుతున్నామని, త్వరలోనే కొత్తది నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. సీనియర్ న్యాయవాది ఎం.దుర్గాప్రసాద్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ అప్పలనాయుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సూరిదేముడు, కోర్టు సూపరింటెండెంటు ఉపేంద్ర, సీఐ నారాయణమూర్తి, ఎస్సై భాస్కరరావు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి


దస్త్రాలు పరిశీలిస్తున్న కమిషనరు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధిలోని వార్డు సచివాలయాల ఉద్యోగులు సమయపాలన పాటించాలని కమిషనర్ కె.అప్పలరాజు ఆదేశించారు. శనివారం జరజాపుపేట వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగులంతా బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు. అనంతరం దస్త్రాలను పరిశీలించారు.

అరకొర సరఫరాతో ఇబ్బందులు



విజయనగరం మండలం పినవేమలిలో అరకొర నీటి సరఫరాతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏడాది క్రితం జలజీవన్ మిషన్ పనులు చేపట్టి.. నేటికీ ఈ పంచాయతీలో ప్రారంభం కాలేదు. పనులు ప్రారంభించి, నీటి కష్టాలు తీరుస్తామని హామీలు ఇచ్చినా ఇంతవరకు అమలు కాకపోవడంతో ప్రజలు ఇక్కట్లు తప్పడం లేదు. పబ్లిక్ కుళాయిల సంఖ్య పెంచాలని, జేజేఎం పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యను ఈవోపీఆర్డీ తిరుపతినాయుడు వద్ద ప్రస్తావించగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తామని చెప్పారు.

- న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

నమ్మండి ఇది రహదారే

ముంజేరు పంచాయతీ ధనాలపేటకు వెళ్లే సీసీ రహదారి పూర్తిగా ఛిద్రమైంది. ఎక్కడికక్కడ పగుళ్లతో రాళ్లు తేలడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు కిలోమీటరు మేర ఇలాగే ఉండడంతో నిత్యం రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో కిశోర్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. రహదారిని పరిశీలించి, అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, భోగాపురం



కల్వర్టు నిర్మాణానికి మోక్షం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలోని ప్రధాన రహదారి నుంచి కోటవీధికి వెళ్లే మార్గంలో అసంపూర్తి ఉన్న కల్వర్టు స్లాబు పనులు శనివారం ఉదయం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ప్రారంభించారు. ఈ కల్వర్టు నిర్మాణానికి మండల పరిషత్తు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.50 లక్షలు మంజూరు చేశారు. ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుబ్బలక్ష్మి, సర్పంచి జి.సంతోషికుమారి తదితరులు పాల్గొన్నారు.


పనులు ప్రారంభిస్తున్న రఘురాజు తదితరులు

ఎంటీఎస్ ఉపాధ్యాయుల వినతి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: తమ సేవలను క్రమబద్ధీకరించి కొనసాగించాలని ఆదుకోవాలని ఎంటీఎస్ ఉపాధ్యాయులు (1998 డీఎస్సీ) శనివారం ఎమ్మెల్యే అదితి గజపతిరాజుకు వినతిపత్రం అందజేశారు. డీఎస్సీలో అర్హతలున్నా గత ప్రభుత్వం క్రమబద్ధీకరించకపోవడంతో 11 నెలలు మూలవేతనంతో నియామకాలు చేపట్టడం వల్ల లబ్ధి చేకూరకుండానే చాలామంది ఉద్యోగ విరమణ చేశారని తెలిపారు. విషయం ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటరావు, సంయుక్త కార్యదర్శి ఎం.అప్పలరాజు, కార్యవర్గసభ్యులు లక్ష్మణరావు, గోపీనాథ్ పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

శిథిలావస్థ.. తీరని అవస్థ



భోగాపురం మండలంలోని మత్స్యకారుల జీవన గమనానికి ఎన్నో అవరోధాలు తప్పడం లేదు. గత ప్రభుత్వ హయాంలో వీరి అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించారు. పట్టిన చేపలను ఆరబెట్టుకునేందుకు వీలుగా ఉన్న గ్రామాల్లో ఏర్పాటుచేసిన ప్లాట్‌ఫారాలు అలా శిథిలావస్థకు చేరాయి. కొన్ని ఇసుక దిబ్బల మధ్య కనిపిస్తున్నాయి. అవసరమైన కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దీనిపై ఎఫ్‌డీవో చాందినిని వివరణ కోరగా తీరప్రాంతంలో మత్స్యకారులకు అవసరమైన కొన్ని వసతుల గురించి ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. - న్యూస్‌టుడే, భోగాపురం


ముంజేరు జగనన్న కాలనీలో పునాదులు వేసి వదిలేశారిలా..

ముంజేరులో 5.. ముక్కాంలో 7

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల తీరు

- న్యూస్‌టుడే, భోగాపురం, డెంకాడ

పేద ప్రజల సొంతింటి కలను జగనన్న కాలనీల పేరుతో గత ప్రభుత్వం నిలువునా కూల్చేసింది. ఆదరాబాదరాగా స్థలాలను ఎంపికచేసి లబ్ధిదారులపై ఒత్తిడి తేవడంతో వారు చేతులెత్తేశారు. ప్రస్తుతం ఆయా కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులు కోరుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు.

భోగాపురం మండలంలోని మేజర్ పంచాయతీ అయిన ముంజేరులో 120 గృహాలు, తీరప్రాంత గ్రామమైన ముక్కాంలో 181 గృహాలు మంజూరు చేశారు. ముంజేరులో ఐదుగురు లబ్ధిదారులు గృహాలు పూర్తిచేయగా.. 93 మంది పునాదులు వేసి వదిలేశారు. మిగిలిన 22 మంది పనులు ప్రారంభించలేదు. ముక్కాంలో ఏడుగురు మాత్రమే పూర్తి చేశారు. ముంజేరు జగనన్న కాలనీలో ఎటు చూసినా బండరాళ్లే కనిపిస్తాయి. ఇంతవరకూ రహదారి నిర్మాణం కల్పించలేదు. కాలనీ ఏర్పడి రెండేళ్లయినా ఇలాంటి పరిస్థితిపై అప్పటి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముక్కాంలో లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులో జాప్యం, రావాల్సిన సామగ్రి సైతం పక్కదారి పట్టాయనే ఆరోపణలున్నాయి. దీనిపై గృహనిర్మాణ సంస్థ అధికారి రాజేష్ వద్ద ప్రస్తావించగా.. మండలంలో ఈ రెండు కాలనీలతో పాటు అన్ని పంచాయతీల్లోనూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. డిసెంబరు ఆఖరు నాటికి నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని చెబుతున్నా కొందరు పెడచెవిన పెడుతున్నారన్నారు.

కొల్లాంలో పునాదుల స్థాయిలోనే..


డి.కొల్లాంలో ఇలా..

డెంకాడ మండలం దేవుని కొల్లాం పంచాయతీలో మొత్తం 58 గృహాలు మంజూరు చేయగా వాటిలో 14 సొంత స్థలాల్లో నిర్మించుకోవడానికి అధికారులు ఆమోదం తెలిపారు. మిగతా 44 ప్రభుత్వ స్థలంలో నిర్మించడానికి ఇళ్ల పట్టాలు అందజేశారు. గ్రామానికి దూరంగా కొండప్రాంతానికి దగ్గరగా ఉండడంతో లబ్ధిదారులు పునాదుల వరకు నిర్మించి వదిలేశారు. దీనిపై గృహనిర్మాణ సంస్థ డీఈ మురళీధరరావు వద్ద ప్రస్తావించగా.. ప్రస్తుత ప్రభుత్వం హయాంలో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు.

కల్పవల్లి.. భక్తులు ప్రణమిల్లి


అన్నపూర్ణదేవిగా నాగోజీపేట దుర్గాలమ్మ..


బాబామెట్ట దేవీపార్కులో..


గునుపూరుపేటలో..


జామిలో అన్నపూర్ణాదేవి

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. మూడో రోజు శనివారం రైల్వేస్టేషన్ వనంగుడిలో ఉన్న దుర్గాదేవిని, మయూరికూడలి నాగోజీపేటలో, సిటీబస్టాండ్ కనకమహాలక్ష్మి అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ● విజయనగరం బాబామెట్ట దేవీపార్కులో విజయదుర్గాదేవి 25 ముఖ అవతారాలతో భక్తులకు దర్శనమిస్తున్నారు. ● డెంకాడ గునుపూరుపేట దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ● జామి గ్రామంలోని బజారు సెంటరులో ఏర్పాటు చేసిన మండపం వద్ద మహిళలు, యువత ఆధ్వర్యంలో సుమారు 6 వేల మందికి అన్నసంతర్పణ నిర్వహించారు.

- న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్, గ్రామీణం, జామి, డెంకాడ

జడ్పీ ఏవో ఉద్యోగ విరమణ


కృష్ణమూర్తి దంపతులను సన్మానిస్తున్న జడ్పీ అధికారులు తదితరులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ పొందిన జిల్లా పరిషత్తు పరిపాలనాధికారి కచ్చాల కృష్ణమూర్తి దంపతులను జడ్పీ సమావేశ మందిరంలో ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో విజయనగరం కొప్పుల వెలమ సంక్షేమ సంఘం నాయకులు, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, డా.అక్కిన శ్రీరామ్మూర్తి, కె.పరదేశి నాయుడు, కె.గోపాలరావు, బి.వరప్రసాద్, జి.శ్రీనివాసరావు, సెట్విజ్ సీఈవో రామ్‌గోపాల్, జడ్పీ ఉప సీఈవో రాజ్‌కుమార్, జిల్లా పరిషత్తు ఉద్యోగులు తదితరులు పాల్గొని వారి సేవలు అభినందనీయమని తెలిపారు.

సంక్షిప్త సమాచారం

సిబ్బందికి సూచనలు

వేపాడ: మండలంలోని 18 సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులతో వల్లంపూడి ఎస్సై బి.దేవి శనివారం వేపాడలో సమావేశమయ్యారు. గ్రామాల్లో చేపట్టాల్సిన విధులు, బాధ్యతలను వారికి వివరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను తప్పక ఆచరించాలని సూచించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

కొత్తవలస: జమ్మూకశ్మీర్‌లో ఈ నెలలో జరగనున్న జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కొత్తవలస మండలం వీరభద్రపురం గ్రామానికి చెందిన సీహెచ్.రాజేష్ ఎంపికయ్యాడు. గుంటూరు జిల్లా వినుకొండలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ జట్టులో స్థానం పొందినట్లు శనివారం రాజేష్ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వేపాడ: విశాఖ - అరకు రహదారిలో కొత్తబొద్దాం సమీపంలో గత నెల 29న ప్రమాదానికి గురైన ఇందుకూరి లక్ష్మీపతిరాజు (65) చికిత్స పొందుతూ విశాఖలో మృతిచెందారని వల్లంపూడి ఎస్సై బి.దేవి తెలిపారు. శృంగవరపుకోటలో పనులు ముగించుకొని ద్విచక్రవాహనంపై కొత్తవలస వెళ్తుండగా అదుపు తప్పి రోడ్డుపై పడిపోయారు. అప్పటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి వర్గాలు సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

జూద శిబిరంపై దాడి

కొత్తవలస: సంతపాలెం సమీపంలోని హరిత జాతీయ రహదారికి పక్కన తోటలో జూద శిబిరంపై దాడిచేసి నలుగురు వ్యక్తుల నుంచి రూ.1,23,540 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సీహెచ్.షణ్ముఖరావు శనివారం తెలిపారు. ఒక ఆటో, రెండు ద్విచక్రవాహనాలు సీజ్‌చేసి జూదం ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేశామని చెప్పారు.

రైతులకు అవగాహన

జామి: రెవెన్యూ, వ్యవసాయశాఖ సంయుక్తంగా జామి రైతు సేవా కేంద్రంలో పంటకోత ప్రయోగాలపై అవగాహన కల్పించారు. తహసీల్దారు కృష్ణలత, వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్, గణాంకాధికారిణి శాంతి పాల్గొన్నారు.

ఉత్సవమూర్తుల ఊరేగింపు

నెల్లిమర్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకీలో ఊరేగించారు. ఉదయం స్వామివారికి ప్రాతఃకాలార్చన, బాలభోగం చేపట్టారు. యాగశాలలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు.



స్థలాల చదును


చదును చేయిస్తున్న యజమానులు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని ప్రదీప్‌నగర్ సత్యసాయి లేఅవుట్‌లో స్థలాలు కొన్న యజమానులు శనివారం చదును పనులు చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలను యజమానులు దాట్ల హనుమంతరావు, వెంకటరావు, శంకరప్రసాద్, ధనుంజయరావు, రాజేశ్వరి, పద్మజ తదితరులు విలేకరులకు వెల్లడించారు. వారి కథనం ప్రకారం.. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో 1982లో రైల్వే ఉద్యోగుల సహకార సంఘం వేసిన లేఅవుట్‌లో 40 మంది స్థలాలు కొనుగోలు చేశామన్నారు. గత ప్రభుత్వంలో మంత్రి బొత్స సత్యనారాయణ సోదరుడు లేఅవుట్ చుట్టూ ప్రహరీ నిర్మించడంతో అడ్డుకున్నామన్నారు. అమరావతిలో హోం మంత్రి అనిత, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎమ్మెల్యే అదితి, కేంద్ర మాజీ మంత్రి అశోక్ తదితరుల దృష్టికి సమస్యను తీసుకెళ్లామన్నారు. అన్ని హక్కులు ఉండటంతో స్థలాలను చదును చేసుకుంటున్నామని తెలిపారు.

వరి పొలాల పరిశీలన


వివరాలు తెలుసుకుంటున్న జిల్లా వ్యవసాయాధికారి

వేపాడ, న్యూస్‌టుడే: వల్లంపూడి, దబ్బిరాజుపేట, వేపాడ పంచాయతీల పరిధిలోని వరి పొలాలను జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు శనివారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. వ్యవసాయ శాఖ కొత్తవలస ఏడీఏ ఎల్.విజయ, వేపాడ మండల వ్యవసాయాధికారి యశ్వంతరావు, ప్రకృతి వ్యవసాయం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

లక్కవరపుకోట: కోనమసివానిపాలెంలోని దళితవాడలో సమస్యలు తిష్ఠవేశాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. తమ సమస్యలు విన్నవించుకోవడానికి శనివారం ఎల్.కోటలో ఎమ్మెల్యే ఇంటికి వచ్చారు. ఆమె అందుబాటులో లేకపోవడంతో అందరూ కలిసి స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకొని విలేకరులతో మాట్లాడారు.

ఆసుపత్రిలో దాహం కేకలు

భోగాపురం, న్యూస్‌టుడే: సుందరపేట సామాజిక ఆసుపత్రిలో తాగునీటి ఇక్కట్లతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న రెండు బోర్లు ఉప్పునీరు కావడంతో వాడకానికి కూడా పనికిరావు. పంచాయతీ పైపులైను ద్వారా వచ్చే నీరు సరిపడా రావడంలేదని, ఒక్కో సమయంలో గర్భిణులకు మంచినీరు అందించేందుకు కూడా ఇబ్బంది పడుతున్నామని ఆసుపత్రి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగేందుకు బయట నుంచి తీసుకొస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో సంబంధిత అధికారులు తెలుసుకోవాలని అన్నారు. దీనిపై వైద్యాధికారి వెంకటేష్ వద్ద ప్రస్తావించగా.. పంచాయతీ నుంచి వచ్చే నీరు సరిపోతే సమస్య ఉండదని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు తెలియజేశామని, మండల సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించినా.. సమస్య పరిష్కారం కాలేదన్నారు.

పల్లెవెలుగు బస్సు ప్రారంభం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలోని ఆర్టీసీ డిపోలో నూతన పల్లెవెలుగు బస్సును శనివారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎస్.కోట నుంచి విశాఖకు నాలుగు ట్రిప్పులు నడుస్తాయని డీఎం రమేష్ తెలిపారు. నాయకులు జీఎస్ నాయుడు, ఆర్.వెంకన్న తదితరులు పాల్గొన్నారు


బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

బ్యాడ్మింటన్‌లో ద్వితీయ స్థానం


ప్రిన్సిపల్, కోచ్‌లతో విద్యార్థులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఇంటర్ కాలేజి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయస్థానం సాధించారని ప్రిన్సిపల్ డా.సీహెచ్ కేశవరావు తెలిపారు. పి.మౌనిక, బి.హారిక, శ్రావణి, హరిణి ఇటీవల విశాఖ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటీల్లో టీం ఛాంపియన్‌షిప్ మహిళా విభాగంలో ద్వితీయస్థానం సాధించారన్నారు. శనివారం కళాశాలలో వీరిని అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ వాసుదేవరావు, పీడీ ఆర్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలకు దోహదం



మాట్లాడుతున్న శశిభూషణరావు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ కార్యశాల నిర్వహించారు. ప్రముఖ క్లౌడ్ ప్లాట్‌ఫాంతో విద్యార్థులకు ప్రయోగాత్మక అనుభవాన్ని అందించారు. నిపుణుల నేతృత్వంలో ప్రయోగ సెషన్లతో పాటు క్లౌడ్ స్టోరేజ్, కంప్యూటింగ్, డేటాబేస్ మేనేజ్‌మెంట్‌తో సహా అవసరమైన సేవలు తెలియజేశారు. సాంకేతికతతో నడిచే ఉద్యోగావకాశాలకు దోహదపడుతుందని కళాశాల సంచాలకుడు ఎం.శశిభూషణరావు తెలిపారు. విద్యార్థులు ధ్రువపత్రాలను అందజేశారు. కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.